# డ్రోన్‌ల పిచికారీతో సమయం, ఖర్చు ఆదా



డ్రోన్‌లతో పంటలకు పురుగుమందు పిచికారీని వివరిస్తున్న శాస్త్రవేత్త బదరీనాథ్

**గంగావతి,న్యూస్‌టుడే:** డ్రోన్‌లతో పంటలకు పురుగుమందులు, పోషకాంశ ద్రావణాలు పిచికారీ చేస్తే రైతులకు ఖర్చు, సమయం ఆదా అవుతాయని గంగావతి వ్యవసాయ విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త బదరీనాథ్ పేర్కొన్నారు. విజయనగర కాలువల ఆధునికీకరణ ఆసియా అభివృద్ధి బ్యాంకు సలహా సమితి ఈజీస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన డ్రోన్‌ల పిచికారీ ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. అరటి తదితర పండ్లతోటలు, వరి పంటలకు తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేయవచ్చన్నారు. పిచికారీకి కూలీల సమస్య తప్పుతుందన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి లాభాలు ఆర్జించాలన్నారు. కార్యక్రమంలో విజయనగర కాలువల రైతుల సమాఖ్య అధ్యక్షుడు సుదర్శన్‌వర్మ, రైతులు హరిహరదేవరాయలు, రమేశ్ కలాల్, టి.చంద్ర పాల్గొన్నారు.